**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

**Cell: 9247819181**
**8309605189**



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల బుధవారం 28 జనవరి 2025 పేజీలు : 5 వెల : 2.00


## తెలంగాణ మహిళలకు సీఎం శుభవార్త



తెలంగాణ రాష్ట్రంలోని మహిళలను ఆర్థికంగా పటిష్టం చేసేందుకు కాంగ్రెస్ సర్కార్ 2009లో 'అభయహస్తం' పథకాన్ని ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ స్వయం సహాయక సంఘాలకు సీఎం రేవంత్ శుభవార్త చెప్పారు. ఈ పథకం కింద 2009 నుంచి 2016 వరకు స్వయం సహాయక బృందాలు జమ చేసిన మొత్తాన్ని తిరిగి మహిళా సంఘాలకు చెల్లించాలని ఆదేశించారు. ఈ మేరకు సెర్ప్ సహకారంతో గ్రామాల వారీగా లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయిస్తున్నట్లు తెలుస్తోంది.

## ట్రంప్ సంచలన నిర్ణయం...

# అమెరికాలో ఐటీ రద్దు





ఆదాయపు పన్ను రద్దు దిశగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అడుగులు వేస్తున్నారు. ప్రజలు స్వేచ్ఛగా ఖర్చు చేసుకునేందుకు వీలుగానే ఈ నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. ప్రజలు స్వేచ్ఛగా ఖర్చు చేసి ఆర్థిక వ్యవస్థలోకి నిధుల ప్రవాహాన్ని పెంచేందుకే ఈ నిర్ణయం తీసుకుంటారని సమాచారం. ప్రజలను ధనవంతులను చేసేందుకు ఈ చర్య ఉపయోగపడుతుందని ట్రంప్ అభిప్రాయపడుతున్నారు. ఇప్పుడు అమెరికా ప్రభుత్వానికి లభించే ఆదాయంలో ఇన్‌కమ్ ట్యాక్స్ నుంచి వచ్చేది భారీగానే ఉంటుంది. ఇతర దేశాల నుంచి వచ్చే వస్తువులపై దిగుమతి సుంకం పెంచడం ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకునేందుకు వ్యూహరచన చేస్తున్నారు. ఇతర దేశాలను సుసంపన్నం చేసేందుకు మన వారిపై పన్నులు వేసే బదులు.. మనమే విదేశాలపై పన్నులు విధించి అమెరికన్లను సంపన్నులు చేయాలి. వీటిని వసూలు చేసేందుకు ఎక్స్‌టర్నల్ రెవెన్యూ సర్వీసును ప్రారంభించాను' అని రిపబ్లికన్ సభ్యుల సమావేశంలో ట్రంప్ వ్యాఖ్యానించారు. అమెరికా చరిత్రలోనే 1870 నుంచి 1913 మధ్య ప్రజలు అత్యధిక సంపదతో తులతూగారని ట్రంప్ పేర్కొన్నారు. నాడు సుంకాల ఆధారిత ఆర్థిక వ్యవస్థ ఉండేదని చెప్పారు. అప్పట్లో దిగుమతి సుంకాల నుంచి ప్రభుత్వానికి పెద్దమొత్తంలో ఆదాయం లభించేందన్నారు. అమెరికా తక్షణమే తన వాణిజ్య వ్యవస్థను మార్చుకోవాలన్నారు. అమెరికా ఉద్యోగులు, కుటుంబాలను రక్షించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పా రు. ఇండియా, చైనా, బ్రెజిల్ అత్యధిక పన్నులు విధిస్తాయని, మనం అలా చేయొద్దని, అమెరికా ప్రయోజనాలే ముఖ్యంగా సంస్కరణలు చేద్దామని చెప్పారు.

## రాజన్న సన్నిధిలో భక్తుల రద్దీ...




వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయం సోమవారం భక్తులతో కిక్కిరిసిపోయింది. తెలంగాణతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తులు మొదట ధర్మగుండంలో పవిత్రస్నానాలు ఆచరించి తలనీలాలు సమర్పించారు. అనంతరం ధర్మదర్శనం, కోడెమొక్కు క్యూలైన్ల ద్వారా ఆలయంలోకి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. భర్తీ రద్దీ ఎక్కువగా ఉండడంతో కోడె మొక్కుల కోసం గంటల కొద్దీ క్యూలైన్లలో వేచి ఉన్నారు. స్వామివారి దర్శనానికి టైం పట్టడంతో క్యూలైన్లలో చిన్న పిల్లలు, వృద్ధులు ఇబ్బంది పడ్డారు.

## జన్నారం మండలంలో చీటింగ్ కేసులో గవర్నమెంట్ టీచర్ సస్పెన్షన్




జన్నారం మండలంలోని కిష్టాపూర్ గవర్నమెంట్ హైస్కూల్?లో టీచర్?గా విధులు నిర్వహిస్తున్న జాడి మురళిని డీఈవో యాదయ్య సస్పెండ్ చేశారు. అధిక లాభాలు వస్తాయనే ఆశ చూపి తన్విత ఆయుర్వేదిక్ స్కీమ్?లో టీచర్లతోపాటు ఇతరులను కూడా చేర్పించారు. వారి వద్ద నుంచి కోట్లలో పెట్టుబడులు పెట్టించాడు. అయితే ఎలాంటి లాభాలు ఇవ్వకపోగా.. ఇచ్చిన అసలు కూడా ఇవ్వకుండా మోసం చేశాడని మండలంలోని కలమడుగు గవర్నమెంట్ స్కూల్ టీచర్ జాడి నర్సయ్య జన్నారం పోలీస్ స్టేషన్?లో గత 14న ఫిర్యాదు చేశారు. తనతో సుమారు రూ. 24 లక్షలు పెట్టుబడి పెట్టించి డబ్బులు ఇవ్వడంలేదని ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీంతో ఈ నెల 24న విచారణ జరిపిన లక్సెట్టిపేట సీఐ అల్లం నరేందర్, జన్నారం ఎస్?ఐ రాజవర్ధన్ టీచర్?జాడి మురళిని అరెస్ట్ చేసి జైలుకు పంపారు. ఈ నేపథ్యంలోనే కిష్టాపూర్ హైస్కూల్ హెచ్?ఎం రాజన్న ఇచ్చిన నివేదిక ఆధారంగా మురళిని సస్పెండ్ చేసినట్లు డీఈవో తెలిపారు.

## మీర్పేట్ గురుమూర్తి భార్య మర్డర్ కేసు

## మాధవిని ఎంత క్రూరంగా నరికాడంటే




మీర్పేట్ గురుమూర్తి భార్య మర్డర్ కేసు వివరాలను వెల్లడించారు రాసకొండ సీపీ సుధీర్ బాబు. గురుమూర్తి పోలీసులను మిస్ లీడ్ చేయడానికి ప్రయత్నించాడని చెప్పారు. మాధవి మర్డర్ పక్కా ప్లాన్ ప్రకారమే చేశాడని, ఎలాంటి క్షణికావేశంతో కాదని తెలిపారు. సంక్రాంతి ముందు రోజు కూడా గొడవలు జరుగుతున్నాయి. సంక్రాంతి రోజు భార్యతో ఉద్దేశపూర్వకంగానే గొడవపెట్టుకుని తలను గోడకేసి కొట్టాడు. ఆమె స్పృహ తప్పి పడిపోగానే కూర్చొని శ్వాస ఆగిపోయేదాకా గొంతు పిసికి పట్టుకున్నాడు. ఇదంతా అమ్మాయి వాళ్ల మేన మామకు చెప్పాడు. ఇంట్లో ఉన్న కత్తితో కాళ్లు కట్ చేశాడు. ఆ తర్వాత తల, చేతులు, మెడ కొసేశాడు. ఈ పీసులన్నీ వాటర్ హీటర్ నీళ్లలో ఉడికించాడు. పెద్ద స్టవ్ మీద బాయిల్ చేసిన పీసులను కాల్చేశాడు. సుత్తి, రోకలి బండతో ముక్కలు ముక్కలుగా పోడి చేసి సాయంత్రం 6 గంటలకు జిల్లెల గూడ చెరువులో వేసినట్లు దర్యాప్తులో తేలిందన్నారు. ఈ మేరకు మర్డర్ చేసిన మరుసటి రోజు పిల్లలను తీసుకొచ్చాడు. అమ్మ బయటకు వెళ్లిందని చెప్పి వారిని పడుకోబెట్టాడు. బెడ్ రూమ్ లాక్ చేసి ఉంచాడు. రెండు రోజులకు మాధవి మిస్ అయిందని ఆమె పెరెంట్స్ కు చెప్పాడు. ఇన్విస్టిగేషన్ చేసినప్పటినుంచి చాలా ఆధారాలు సేకరించాం. మేన మామకు చెప్పాడు. చెరువు దగ్గర చిన్న చిన్న బ్యాగులో పెట్టి పడేస్తే మున్సిపల్ వాళ్లు తీసుకెళ్లారని చెప్పాడు. ఆ తర్వాత మళ్లీ మెటిరీయల్ అంతా సీజ్ చేసి పరిశీలించాం. కానీ బయటపడలేదు. మళ్లీ పౌడర్ చేసినట్లు గుర్తించామన్నారు. మాజీ జవాన్ అయిన గురుమూర్తి చాలా కృరమైన మనస్థత్వం కలిగిన వ్యక్తి. మనిషికుండే లక్షణాలు కనిపించట్లేదు. చంపిన నేరం మిస్సింగ్ కేసులా ఉంచేందుకు చాలా ప్రయత్నించాడు. పశ్చాత్తాపం కనిపించలేదు. అంతా బూడిద చేశాడు. 4 గంటలపాటు ఇళ్లంగా కడిగేశాడు. అతి కిరాతకమైన మర్డర్ ఇది. ఏ ఆధారం లేకుండా చాలా ప్లాన్స్ చేశాడు. ఒక వ్యక్తి చేయాల్సిన పనికాదు. కానీ అతను ఎలా చేయగలిగాడో. ఇంటర్నల్ ఇష్యూతోనే ఇలా చేశాడు. మూడు ఫ్లోర్స్ ఉన్న ఇళ్లు అది. మేము వెళ్లిన తర్వాత స్మెల్ వచ్చింది. పిల్లలకు కూడా స్మెల్ వస్తే డైవర్ట్ చేశాడు. పక్కా ప్లాన్ ప్రకారమే చేశాడు. క్షణకావేశం కాదు. త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తాం. మీడియా బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. తప్పుదారి పట్టించొద్దు. అందరం బాధితురాలికి న్యాయం చేయాలి. మరోకరు ఇలా చేయకుండా చర్యలు తీసుకుంటాం. చాలా టీమ్స్ ఇందులో పాల్గొన్నాయని సీపీ అన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net

MANA VAARTHA


## ఏసీబీకి చిక్కిన ఇద్దరు ఆఫీసర్లు




ట్రాన్స్‌ఫార్మర్‌కు విద్యుత్ సప్లై ఇచ్చేందుకు లంచం డిమాండ్ చేసిన ఓ ఎలక్ట్రికల్ ఏఈని ఏసీబీ ఆఫీసర్లు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే... మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్లకల్ గ్రామ శివారులో ఉన్న లక్కీ ఇండస్ట్రీస్‌లో ఇటీవల ట్రాన్స్‌ఫార్మర్‌ను ఫిట్ చేశారు. దీనికి విద్యుత్ సప్లై ఇచ్చేందుకు ఇండస్ట్రీ నిర్వాహకులు మనోహరాబాద్ ఎలక్ట్రికల్ ఏఈ కృష్ణను సంప్రదించారు. దీంతో రూ. 50 వేలు ఇస్తే పని పూర్తవుతుందని ఏఈ చెప్పడంతో చివరకు రూ. 30 వేలకు ఒప్పందం చేసుకొని ఈ నెల 17న రూ. 10 వేలు ఇచ్చారు. మిగతా రూ. 20 వేల కోసం ఏఈ కృష్ణ ఇబ్బంది పెడుతుండడంతో ఇండస్ట్రీ నిర్వాహకులు ఏసీబీ ఆఫీసర్లను కలిశారు. వారి సూచనతో సోమవారం ఏఈ ఆఫీస్‌కు వచ్చి రూ. 20 వేలను ఇచ్చారు. అప్పటికే అక్కడ ఉన్న ఏసీబీ ఆఫీసర్లు ఏఈ కృష్ణను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏఈని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ సుదర్శన్ చెప్పారు. దాడిలో ఇన్‌స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, రమేశ్ పాల్గొన్నారు. మరోవైపు రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇంటి కోసం లంచం తీసుకున్న ఓ వార్డు ఆఫీసర్ ఏసీబీ ఆఫీసర్లకు చిక్కాడు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డుకు చెందిన ఓ వ్యక్తి రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇంటి కోసం అప్లై చేసుకున్నాడు. వీటిని మంజూరు చేసేందుకు వార్డ్ ఆఫీసర్ వినోద్ రూ. 3 వేలు డిమాండ్ చేయగా, రూ. 2,500 ఒప్పందం కుదిరింది. తర్వాత దరఖాస్తుదారుడు ఏసీబీ ఆఫీసర్లను కలిసి ఫిర్యాదు చేశాడు. వారి సూచనతో సోమవారం పట్టణంలోని ఓ జ్యూస్ పాయింట్ వద్ద ఉన్న వార్డ్ ఆఫీసర్ వినోద్‌ను కలిసి రూ. 2,500 ఇచ్చాడు. అప్పటికే అక్కడికి వచ్చిన ఏసీబీ ఆఫీసర్లు వినోద్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆఫీసర్‌ను వరంగల్ ఏసీబీ కోర్టుకు అప్పగిస్తామని డీఎస్పీ వై. రమేశ్ తెలిపారు.

# నీలాగా చెప్పులు మోసి మంత్రి పదవి తీసుకోలేదు




**మల్కాజ్గిరి జిల్లా జనవరి 28 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :**బండి సంజయ్ మంత్రి మీ నోటికి వచ్చే విధంగా మాట్లాడవద్దు తెలంగాణ ప్రజలు గద్దరన్నను విమర్శించితే నీ భరతం పడతారు మరచిపోవద్దు రాష్ట్ర ప్రజల తాకిడికి నీవు తట్టుకోలేవు. గద్దర్ బ్రతికి ఉన్నపుడు ఒక మాట? మరణించిన తర్వాత ఒక మాట? మాట్లాడే నిన్ను ఏమనలే తెలంగాణ ఉద్యమం ఢిల్లీలో అద్వాని, అమ్మ సుష్మస్వరాజ్ తో కలసి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ధర్నా చేసినప్పుడు నీవు ఎక్కడున్నావు ? అమితాషా తో భూటాకపు కేసులు ఎత్తివేయాలని అనే క సార్లు కలసినపుడు ఏమి చేసావు బండి సంజయ్ మీరు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుని గా ఉన్నప్పుడు మీపార్టీ కార్యాలయంలోనే కిషన్ రెడ్డి సహాయ హోమ్ మంత్రిని కలసి వస్తుంటే గద్దర్ అన్నాను నీ రూంలోకి ఫొటోలు దిగి గుండెకు అత్తుకొని మాట్లాడిన సంగతి మర్చినావ బండి సంజయ్ ? మీ పార్టీ కార్యకర్తలను గద్దర్ చంపినప్పుడు చూసావా మంత్రి ? ప్రధానమంత్రి తేది 21-08-2023న పంపిన లేటర్ పర్మసించిన లేఖ భూటకమేనా అందుకే రాష్ట్ర ప్రభుత్వం పంపిన ఐదు గురికి రాకుండ అడ్డు పడ్డావా? బండి సంజయ్? గద్దర్ ఎన్నో ప్రభుత్వ అవ్వార్డులు తిరష్కరించారు, నంది అ వ్వార్డులను తిరష్కరించారు. మీ లాగా బానిస బ్రతుకు బతుకలేదు మీ లాగ చెప్పులు మోసి మంత్రి పదవి తీసుకోలేదు. గద్దరన్న గురించి విమర్శించే మాట్లాడే హాక్కు నీకు లేదు. బేశరతుగా క్షమాపణ చెప్పాలి, మీరు మాట్లాడే మాటలు వింటుంటే "గాడిదకు ఏమితెలుసు గంధం సువాసన" "పందికేమీ తెలుసు పరిమాలాల వసానా " మనిషి అన్నోడికి తెలుసు మల్లెపువ్వల వాసన"ఇప్పటికైనా ప్రజలకు క్షమపన చెప్పు లేకుంటే ఉమ్మడి రాష్ట్రలలో ప్రజా సంఘాలు, కులాసం ఘాలు, కళాకారులు, మేదావులు, రచయితలుఉద్యోగ, మహిళ, కార్మిక, విద్యా ర్థి, యువజన సంఘాలు మీ కార్యాలయాలను, మీ ఇండ్లను ముట్టడి, దర్నాలు నిరసన కార్యక్రమలను చేపట్టాలని గద్దర్ అభిమానుల సంఘం, అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటి, జజ్జనక కళా మండలి, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘాలుపిలు పునిస్తున్నాయి సీ ఎల్. యాదగిరి అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతన్నలకు క్షమాపణ చెప్పాలి



**జనవరి 28 మన వార్త ప్రతినిధి**
గుర్రాల రాంభూపాల్ రెడ్డి నిన్న కల్వకుర్తి పట్టణంలో హైదరాబాద్ చౌరస్తాలో వేరుశనగ రైతులు ఎంతో వ్యయ ప్రయాసాలకోర్చి కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర రాలేదని ఆవేదనతో కడుపు కాలి కన్నీటితో రాస్తారోకో చేస్తుంటే రాస్తారోకో విరివింప చేయడానికి అక్కడికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతుల ఆవేదనను విని వాళ్ళని ఓదార్చాల్సిందిపోయి బెదిరింపు ధోరణిలో రైతుల మీదకి చెయ్యి ఎత్తికొట్టబోయి బలవంతంగా వారితో రాస్తారోకో విరమింప చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బుద్ధి తెచ్చుకొని వెంటనే కల్వకుర్తి వేరుశనగ రైతులకు క్షమాపణ చెప్పాలి. వెంటనే సమస్యను కలెక్టర్ దృష్టికి ఎమ్మెల్యే దృష్టికివ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరుతున్నాను ఒకవైపు రైతుభరోసా లేక మరోవైపు పండించిన పంటకు గిట్టబాటు ధర లేక అల్లాడిపోతున్న రైతులను కనీసం కంటి తుడుపు చర్యలకు పాల్పడకుండా రైతన్నలను మరింత ఆవేదన గురి చేసినందుకు క్షమాపణ చెప్పి మీ తప్పుని సరిదిద్దుకోవాలని లేకపోతే భారతీయ జనతా పార్టీ మిమ్మల్ని మీ పార్టీని రైతు వ్యతిరేకులుగా గుర్తిస్తుందని హెచ్చరించిన బిజెపి నాయకులు గుర్రాల రాంభూపాల్ రెడ్డి.

# రైల్వే పనులపై ప్రత్యేక దృష్టి పెడుతున్న ఎంపీ ఈటల రాజేందర్..



**మల్కాజ్గిరి జిల్లా జనవరి 28 మనవార్త జిల్లా ప్రతినిధి అంతోని** :మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గంలోనే అత్యధిక రైల్వేస్టేషన్లు, రైల్వే లైన్లు, అండర్ బ్రిడ్జీలు, ఓవర్ బ్రిడ్జిలు ఉండడతో రైల్వే పనులపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు ఎంపీ ఈటల రాజేందర్. ఇప్పటికే పలుమార్లు రైల్వే అధికారులతో సమావేశం అయ్యారు. రైల్వే, జిహెచ్ఎంసి అధికారుల సంయుక్త సమావేశం ఏర్పాటు చేశారు. రైల్ నిలయంలో జరిగిన సమావేశంలో ఇరు విభాగాల మధ్య పెండింగ్ లో ఉన్న పనులనుసమీక్షించారు. త్వరిత గతిన పూర్తి చేయడానికి కలిసి పనిచేయాలని సూచించారు. ప్రతి నెలా సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకొని పనులు పూర్తి చేస్తామని రైల్వే, జిహెచ్ఎంసి అధికారులు ఎంపీ ఈటల రాజేందర్ కి తెలియజేసారు. ఈ సమావేశంలోజిహెచ్ఎంసి కమీషనర్ఇలాంబర్తి, డిజిఏం. ఉదయనాథ్, డిఆర్ఏం. లోకేష్ వైష్ణవ. సిఈ. పబ్లిక్ హెల్త్ భాస్కర్ రెడ్డి, హెచ్ఆర్ డి సిఎల్. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా సదస్సు నిర్వహించిన పోలీస్ అధికారులు



**-ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్పీ రూపేష్...**

**జహీరాబాద్, జనవరి 28 (మన వార్తా):** జహీరాబాద్ డివిజన్ పోలీసు అధికారులు ఎన్ కన్వెన్షన్ హాల్ లో రోడ్డు భద్రతా అవగాహన సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై పలు సూచనలు చేశారు. వాహనాలను నడిపేటప్పుడు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని అన్నారు. ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. వాహనాన్ని అతివేగంతో నడుపకూడదని, మత్తు పదార్థాల సేవించి డ్రైవింగ్ చేయకూడదని అన్నారు. రోడ్డు కూడలి, మూల మలుపులో వాహనాన్ని ఆపి అక్కడి నుండి వస్తూ పోయే వాహనాలను గమనిస్తూ, జాగ్రత్తగా ముందుకు పోవాలని సూచించారు. వాహనం నడిపే సమయంలో ఫోన్ మాట్లాడకూడదన్నారు, కారు నడిపే సమయంలో సీట్ బెల్ట్ తప్పనిసరి పెట్టుకోవాలన్నారు. వేదిక పై నుండి సభ మధ్యలోకి వచ్చి విద్యార్థులతో మాట్లాడారు. బైక్ నడిపే ముందు తప్పని సారి హెల్మెట్ పెట్టుకోవాలని తమ అన్నా, నాన్నలకు, కుటుంబ సభ్యులకు ఒప్పించి హెల్మెట్ పెట్టించాలని వాగ్దానం చేయించారు. జహీరాబాద్ డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, కుటుంబ సభ్యులు ప్రమాదంలో చనిపోతే బాధిత కుటుంభం రోడ్డున పడుతుందని కావున వాహనాలు జాగ్రత్తగా నడిపి ఇంటికి చేరుకోవాలని సూచించారు. పట్టణ సిఐ శివలింగం, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య మాట్లాడుతూ రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలకు గురికాకుండా కుటుంబాలతో సంతోషంగా ఉండాలన్నారు. కుటుంబ సభ్యులు చనిపోతే పడే కష్టాలు, బాధలు తెలిసేందుకు, రోడ్డు ప్రమాద బాధితులతో మాట్లాడించారు. సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామీణ సర్కిల్ ఇన్స్పెక్టర్ జక్కుల హనుమంతు, డివిజన్ ఎస్ఐ లు కాశీనాథ్, ప్రసాద్ బాబు, రాజిరెడ్డి, నరేష్, రాజశేఖర్, ఏ ఎస్ఐ లు కానిస్టేబుళ్లు, హోంగార్డులు, ఆయా పరిశ్రమల కార్మికులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తగితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ క్రీడాకారుడు రవీందర్ పాడేమోసిన ఎండి అజీజ్ ఖాన్ జిల్లా గ్రంథాలయ చైర్మన్



**జనవరి28బీ హన్మకొండ జిల్లాబీ నడికుడ మండలంబీ(మన వార్త ప్రతినిధి శనిగరపు రమేష్)**ఈరోజు నడికుడ మండలం నార్లాపూర్ గ్రామంలో కబడ్డీ ప్లేయర్, సీనియర్ కాంగ్రెస్ లీడర్ శనిగరపు రవీందర్ అకాల మరణానికి వారి అంత్యక్రియలో పాల్గొని వారికి నివాళులర్పిస్తూ పాడే మోసిన జిల్లా గ్రంధాలయ చైర్మన్ అజీజ్ ఖాన్ ఆయన మాట్లాడుతూ రవీందర్ సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు ఎంతో క్రమశిక్షణతో గేమ్స్ ఆడేవారు మరియు కాంగ్రెస్ పార్టీకి సీనియర్ లీడర్ గా తన సేవలు అందించడం జరిగింది. వారి మరణం చాలా బాధాకరమని వారు అన్నారు. యండి. అజీజ్ ఖాన్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ హన్మకొండ జిల్లా. యండి అబుల్లా ఖాన్ తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, ఆకుల సారంగపాణి, హన్మకొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పసుల రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు హన్మకొండ జిల్లా పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని కబడ్డీ, సీనియర్ ప్లేయర్స్ గోవింద సురేష్, గూడలి సదన్ కుమార్, దుప్పటి సదానందం, ఏకు సుధాకర్, సర్పంచి సమ్మయ్య మరియు కబడ్డీ క్రీడాకారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 1న హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా



**-జయప్రదం చేయాలని బొట్ల చక్రపాణి పిలుపు...**

**జనవరి28బీ హన్మకొండ జిల్లాబీ వరకాల మండలంబీ(మన వార్త ప్రతినిధి రమేష్)**
రాష్ట్ర వ్యాప్తంగాహొ హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఫిబ్రవరి 1న జరుగు ధర్నా జయప్రదం చేయాలని ఆల్ అమాలి వర్కర్స్ యూనియన్ సిఐటీయు కార్యదర్శి బొట్ల చక్రపాణి హమాలీ కార్మికులకు పిలుపునిచ్చారు. ఈరోజు పరకాలలో హమాలీ కార్మికులతో ధర్నా కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న సిమెంట్, ఐరన్, వ్యవసాయ మార్కెట్, ఐకెపి, కూరగాయలు తదితర హమాలీ కార్మికులుగా ఏళ్ల తరబడిహొ పనిచేస్తు, ఎలాంటి హక్కులు లేకుండా, రోజుకు 10 నుండి 12 గం?లు పనిచేస్తున్నారు. హమాలీలు నిత్యం బరువులు మోయడం వలన శరీరం బండబారిపోతుందాని నడుములు వంగిపోయి, నరాలు సచ్చుబడి పోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దుమ్ము, దూలి, గాలి, వెలుతురు లేకుండా పని చేయడం ఫలితంగా ఊపిరితిత్తుల జబ్బుల భారీన పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వీరు పనిచేసి క్రమంలో ప్రమాదాలు జరిగి అనేక మంది గాయాలపాలై కాళ్లు, చేతులు విరిగి మంచాలకు పరిమితమైన హమాలీల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. వీరు చేసే పనిద్వారా ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయలు వస్తున్నాయి. కాని వీరి సంక్షేమాన్ని మాత్రం పాలకులు విస్మరిస్తున్నాయని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా పాలకులు వీరి కోసం భవన నిర్మాణ కార్మికుల తరహా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, వీరి సంక్షేమం కోసం పనిచేయాలని ఆయన డిమాండ్ చేశారు. 50 సం?లు పైబడిన హమలీ కార్మికులకు రూ. 10వేల పెన్షన్ ప్రతినెల ఇవ్వాలని హమాలీ కార్మికులు మరణిస్తే 10 లక్షల ఎక్స్ గ్రేషియో ఇచ్చి, వారి కుటుంబాన్ని అదుకోవాలని, హమాలి కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 1న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరుగు ధర్నా లో హమాలీ లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిల్నునిచ్చారు. ఈ సమావేశంలోహొ నాయకులు ఆదాం, మోహన్ , కమల్ , సాంబయ్య, మల్లేశం, నర్సయ్య , రాజు రామ్మూర్తి ,రమేష్ సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్...



**జనవరి 28 మన వార్త ప్రతినిధి**
రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామపంచాయతీ సంగాయిపల్లి గ్రామానికి చెందిన 27/01/2025 నాడు తాడెం జంగమ్మ ఆనారోగ్యంతో నిన్న రాత్రి మృతి చెందింది. గ్రామ బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పబ్బ సంపత్ కుమార్ ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ తెలంగాణ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూమూడువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ వార్డు సభ్యులు ఉదయ్ శంకర్, తిరుపతి, శేకర్, కుమార్, పెంటయ్య, రమేష్, మల్లేష్, దశరథం, సంపత్ కుమార్, శ్రీకాంత్, శ్రీశైలం, రాజు, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పదవి కాలం ముగించుకున్న కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్ ను సత్కరించిన డివిజన్ వాసులు



**నిజాంపేట్, జనవరి 28 (మన వార్త ప్రతినిధి రాజు)**
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్లో అభివృద్ధికి పాటుపడి ఇటీవల పదవీకాలం ముగించుకున్న నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్ ను కోఆప్షన్ మెంబర్ వాణి మరియు డివిజన్ వాసులు వారి సేవలు డివిజన్లో చేసిన అభివృద్ధి పనులు మర్చిపోలేమని ఆత్మీయంగా పూల బొకే ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జ్యోతి ,నాగేష్, ప్రసాద్, విక్రమ్ ,ఖాదర్, చిన్న, సాయి తదితరులు పాల్గొన్నారు.

# అభయ యాప్ తో ప్రయాణికులకు భద్రత..



**-ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్..**

**ఇల్లంతకుంట జనవరి: 28 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచనల మేరకు ప్రయాణికుల సురక్షిత, భద్రత కోసం మంగళవారం రోజున ఇల్లంతకుంట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండలంలో ప్రయాణికుల రక్షణ దృష్ట్యా మండలంలోని 80 ఆటో ప్యాసింజర్ వాహనాలకు "అభయ యాప్ మై ఆటో సేఫ్ క్యూ ఆర్ కోడ్" ని అనుసంధానం చేయడం జరిగిందని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రయాణికులు ఆటోలో ప్రయాణిస్తున్న సమయంలో ఆసురక్షితంగా భావించే ఏదైనా పరిస్థితిని సంఘటనలను ఎదుర్కొన్నపుడు ఆటోకి ముద్రించిన "క్యూ అర్ కోడ్"ను స్కాన్ చేయాలని స్కాన్ చేయగానే వెంటనే డ్రైవర్ ఫోటో, వివరాలతో పాటుగా వాహనంకి సంబంధించిన వివరాలు వస్తాయి స్కాన్ చేసిన వ్యక్తి ఫోన్ నెంబర్ యాప్ లో ఎంట్రీ చేసి ట్రేస్ ద లొకేషన్ అని ఎంట్రీ చేయగానే వాటితో పాటుగా ఎమర్జెన్సీ కాల్, ఎమర్జెన్సీ కంప్లైంట్ ఆప్షన్స్ రావడం జరుగుతుందన్నారు. ఎమర్జెన్సీ కాల్ లేదా టెక్స్ట్ రూపంలో స్పందించినప్పుడు ప్రయాణికులు ప్రయాణిస్తున్న ప్యాసింజర్హొవాహనం యొక్క లైవ్ లొకేషన్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ కి వెళ్తుంది ఆటోలో ఎక్కినప్పటి నుండి దిగేంతవరకు కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా మానిటర్ చేయడం జరుగుతుంది. కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా సమీపంలో ఉన్న పోలీసులు అక్కడికి చేరుకొని తగు రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలియజేశారు. అలాగే గతంలో ఆటో డ్రైవర్ ఏదైనా పోలీస్ కేసులో ఇన్వాల్వ్మెంట్ అయి ఉంటే క్యూఆర్ కోడ్ స్కాన్ చేయగానే థిస్ ఆటో నాట్ సేఫ్ అనే రెడ్ సిగ్నల్ వస్తుంది ఇది ప్రయాణికులకు సేఫ్ జర్నీ చేయడానికి చాలా ఉపయోగపడుతుంది అన్నారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వామ్యం కావాలని, ఆటో లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు. ప్రజలు ఆటోలో ప్రయాణిస్తున్నప్పుడు డ్రైవర్ ప్రయాణికులతో అసభ్యకరంగా ప్రవర్తించిన రాష్ డ్రైవింగ్ డ్రంక్ అండ్ డ్రైవ్ హిట్ అండ్ రన్ చేసిన ఈ యాప్ ద్వారా కంప్లైంట్ చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ బూత్ కమిటీల ఏర్పాటు...



**ఇల్లంతకుంట జనవరి: 28 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)** ఇల్లంతకుంట మండలంలోని భారతీయ జనతా పార్టీ బలోపేతానికి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని వంతడుపుల గ్రామంలో శక్తి కేంద్రం ఇంచార్జ్ కాట్నపల్లి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రోజు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బూత్ అధ్యక్షులుగా చిమ్మనగొట్టు శ్రీనివాస్ బూత్ నెంబర్269,పండు నరేష్ బూత్ నెంబర్270,వీరిద్దరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా అధ్యక్షులు బిజెపి పార్టీ సభ్యులకు పార్టీ పెద్దలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ బూతులో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రాజిరెడ్డి శ్రీనివాస్,కార్యకర్తలు దుర్మట్ల కనకయ్య,చింటూ,శేఖర్,రాజు,బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఖాతాదారులపై మొరంపల్లి బంజరశాఖ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది దుర్భాషలాడుట






**-ఖాతాదారులకు కనీసం త్రాగునీరు సదుపాయం చేయని సిబ్బంది..**

**(బూర్గంపాడు /మనవార్త, 28, జనవరి, 25 )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది ఖాతాదారులపై దురుసుగా ప్రవర్తిస్తూ,దుర్భాషలాడటంపై, ఖాతాదారులు సిబ్బంది పనితీరుపై అసంతృప్తి వ్యక్తపరుస్తున్నారు. ఇటీవలే బ్యాంక్ యొక్క పేరు ఐఎఫ్ఎస్సి కోడ్ మారటంతోపాటు రైతుబంధు, రైతుభరోసా రుణం ఖాతాలో జమకావడంతో ఖాతాదారులు బ్యాంకు దగ్గర బారులు తీరుతున్నారు అట్టిఖాతాదారులను బ్యాంకు చుట్టూ తిప్పిస్తున్న వైనం. ఈ విషయంపై బ్యాంకు మేనేజర్ ను వివరణ కోరగా మా సిబ్బంది తీరు ఇలాగనే ఉంటది అంటూ సిబ్బందిని ప్రోత్సహించడం హాస్యస్పదం. మొరంపల్లి బంజర శాఖలో పనిచేస్తున్న సిబ్బంది పనితీరుతో అసహనం వ్యక్తం చేస్తూ వెనుతిరిగి వెళ్ళిపోతున్న ఖాతాదారులు. ఈ శాఖపై సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మోరంపల్లి బంజరశాఖ ఖాతాదారులు వేడుకుంటున్నారు.

## బ్యాంకులు సరైన భద్రతను ఏర్పాటు చేసుకోవాలి



**-జిల్లాలోని అన్ని బ్యాంకుల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్....**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 28 ( మన వార్తా ప్రతినిధి )**ఈ రోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లాలోని అన్ని బ్యాంకుల అధికారులతో ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సమావేశమయ్యారు.ముఖ్యంగా ఇటీవల వరంగల్ మరియు బీదర్ ప్రాంతాలలో బ్యాంకులలో జరిగిన దొంగతనాలను ఉద్దేశించి,అలాంటి సంఘటనలు జిల్లాలో జరగకుండా బ్యాంకు అధికారులు తమ తమ బ్యాంకులకు సంబంధించి పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.బ్యాంకుల లోపల మరియు వెలుపల అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.బ్యాంకులలో ఉండే సెక్యూరిటీ అలారం యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఏటీఎం లలో నగదును లోడ్ చేసేటప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని,అక్కడ సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని సూచించారు.సామాజిక బాధ్యతలో భాగంగా సైబర్ క్రైమ్స్ పై బ్యాంకుల తరఫునుండి కూడా జిల్లా ప్రజలకు నిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు.ఇందులో భాగంగా కరపత్రాలను,పోస్టర్లను తయారుచేసి ముఖ్యమైన ప్రదేశాల్లో అతికించాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడి నగదును కోల్పోయిన బాధితులకు నేరగాళ్ల అకౌంట్లలో ఫ్రీజ్ చేయబడిన నగదును త్వరితగతిన వారికి అందేలా పోలీస్ శాఖతో సమన్వయం పాటిస్తూ చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.ప్రభుత్వ ఇన్సూరెన్స్ స్కీములకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించి వారు జీవిత బీమాలు చేసుకునే విధంగా ప్రచారం చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పి పరితోష్ పంకజ్ ఐపిఎస్,ఇల్లందు డిఎస్పీ చంద్రభాను,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్ మరియు జిల్లాలోని అన్ని బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీని పూర్తిగా రద్దు చేయడం జరిగింది



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 28 ( మన వార్త ప్రతినిధి )**మహిళా కాంగ్రెస్ లో పదవులు కావాలి అంటే మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు సభ్యత్వాన్ని చేయాలి.ఆల్రెడీ సభ్యత్వం చేసినటువంటి సభ్యులకు మాత్రమే మహిళా కాంగ్రెస్ లో పదవులు కేటాయించబడతాయి అంటే వాళ్ళు చేసినటువంటి సభ్యత్వాన్ని బట్టి వాళ్ళ పదవులు ఇవ్వడం జరుగుతుంది మహిళా కాంగ్రెస్ లో ఇప్పటివరకు పదవుల్లో కొనసాగినటువంటివాళ్లు మెంబర్షిప్ డ్రైవ్ లో పాలుపంచుకుంటేనే పదవులు వాళ్లు చేసినటువంటి మెంబర్షిప్ వల్ల వాళ్లకు పదోన్నత వాళ్ళ పదవి కంటే కిందిస్థాయి పదవి అనేది ఆధారపడి ఉంటుంది తప్ప ఎవరి రికమండేషన్ ఉండదు ఇది ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లంబా గారి ఆదేశం రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సూచనల మేరకు త్వరలోనే మహిళా కాంగ్రెస్ కమిటీని వేయడం జరుగుతుంది

## అభివృద్ధి లో చైర్మెన్ గా తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న తక్కల్లపల్లి రాజేశ్వరరావు..



**– ఘనంగా సన్మానించిన స్థానిక ప్రజలు...**

**జమ్మికుంట, జనవరి 28( మన వార్త ప్రతినిధి ):**జమ్మికుంట పట్టణంలోని ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలకు స్పందించి సకాలంలో పరిష్కరించి పట్టణ అభివృద్ధికి తోడ్పడి, ప్రజల మనసులో జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మెన్ గా తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న తక్కల్లపెల్లి రాజేశ్వరరావు ను మంగళవారం తన నివాసంలో ప్రజలు, సన్నిహితులు,అభిమానులు, పలు వార్డుల పెద్దమనుషులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు చైర్మెన్ గా సేవలందించి ప్రజల మన్ననలు పొందారాని పట్టణ అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకున్నాడని కొనియాడారు.పట్టణంలోని ముప్పై వార్డులో ప్రతి గల్లీలో సిసి రోడ్లు,డ్రైనేజీలు నిర్మించి, త్రాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇంటింటికి నల్ల కలెక్షన్ ఇచ్చి నీటి సౌకర్యం కల్పించారని తెలిపారు.ఐదు సంవత్సరాలుగా పట్టణ ప్రజలకు ఎంతో సేవ చేశారాని ప్రజలకు చేసిన సేవలు మరువలేనివి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంతోష్, నరసన్న, రాజగోపాల్, సతీష్, చందు, రమేష్,ఋషి,సుదర్శన్, సాగర్, సంపత్,గంగన్న,అశోక్, కిరణ్,చారి,రమేష్,జగదీశ్వర్, రామ్మూర్తి, రామన్న, ఎల్లయ్య,చిరంజీవి,రవి, మహేష్,రాజు మరియు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి అవినీతి, మెడికల్ బోర్డు అవకతవకల లోపాలపై జాతీయ దర్యాప్తు సంస్థలచే విచారణ జరిపించాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 28 ( మన వార్త ప్రతినిధి )** సింగరేణి సంస్థ సి అండ్ ఎండీ ఎన్ . బలరాం ఐ ఆర్ ఎస్ ను తన ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిసిన ఆజాద్ అధికార్ సేన పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జ్ బోడికల ప్రేమ్ దయాళ్. అనంతరం సింగరేణి సంస్థలో నెలకొన్న అవినీతి అక్రమాలపై మెమొరాండం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సింగరేణి సంస్థలో నెలకొన్న అవినీతి, మెడికల్ బోర్డు అవకతవకలు, మెడికల్ బోర్డు నిర్వహణ లోపాలపై జాతీయ దర్యాప్తు సంస్థలచే లోతుగా పూర్తి స్థాయి విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. మెడికల్ బోర్డు పేరున నష్టపోయిన ఉద్యోగులకు న్యాయం చేసి సింగరేణి మనుగడ మరియు రానున్న రోజుల్లో సింగరేణి వారసులతో పాటు యువ తరానికి ఉద్యోగ అవకాశాలు లభించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. సింగరేణి సంస్థ వ్యాప్తంగా ఉన్న పాఠశాలలో వచ్చే 2025-2026 విద్య సంవత్సరానికి పూర్తి స్థాయిలో “ సీబీఎస్ఈ “ విద్యను ప్రారంభించి విద్య సంస్థల్లో కలిగా ఉన్న అధ్యాపకుల భర్తీ చేపట్టాలని, సింగరేణి ఉద్యోగులతో పాటు సంస్థ వ్యాప్తంగా పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులందిరికి పూర్తి స్థాయిలో ఉచిత విద్య, కార్పొరేట్ తరహా వైద్యం అందించాలని చెప్పారు. సింగరేణి ఉద్యోగుల తరహా సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ప్రతి నెల 3వ తేదిన ప్రతి కాంట్రాక్టు ఉద్యోగుల అందరికి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సానుకూలంగా స్పందించిన సి ఎండీ బలరాం మెడికల్ బోర్డు అక్రమాలపై త్వరలో సిఐడి నివేదిక వస్తుందని ఈ విషయం సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తనని చెప్పారు. 2025-2026 విద్య సంవత్సరంలో సింగరేణి పాఠశాలలో సీబీఎస్సీ సిలబల్ ప్రారంభిస్తామని తెలిపారు.

## ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్ మెంట్ వారి ఆధ్వర్యంలో అంగన్వాడీ సెంటర్ లో అయోడిన్ పై అవగాహన




**గంభీరావుపేట జనవరి 28 మన వార్త ప్రతినిధి** మండల కేంద్రంలో ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా, ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక అంగన్వాడీ సెంటర్ లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో అయోడిన్ లోపం ద్వారా యుక్తవయస్సు మహిళల్లో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు , పిల్లల్లో మందబుద్ధి, శారీరక ఎదుగుదల లోపిస్తుందని, గాయిటర్, థైరాయిడ్ వంటి రుగ్మతలు వస్తాయని అందుకు గర్భవతులు, పాలిచ్చే తల్లులు, విద్యార్థులు అయోడిన్ ఉన్న సీ ఫుడ్ అయినటువంటి చేపలు, రొయ్యలు, మరియు కూరగాయలు, పాలు,పెరుగు నాణ్యమైన పౌష్టిక ఆహారం, మంచి భోజనం తీసుకోవాలని ఐ జి డి ద్వారా వివరించారు.ఇట్టి కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ సంగీత, మరియు అంగన్వాడీ టీచర్స్ ఆశ వర్కర్స్ పాల్గొనడం జరిగింది.

## సామాజిక కార్యకర్త ముసుగులో బ్లాక్ మెయిల్ కు పాల్పడుతున్న సాబీర్ ఆలిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి




**- కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్...**

**జమ్మికుంట, జనవరి 28( మన వార్త ప్రతినిధి):** సామాజిక కార్యకర్త ముసుగులో అనేక బ్లాక్ మెయిల్ కు పాల్పడుతున్న సాబీర్ ఆలీ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్ అన్నారు. జమ్మికుంట పట్టణంలో గల ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడారు. సాబీర్ అలీ ప్రజలను,అధికారులను బ్లాక్మెయిల్ చేస్తూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును నీరుగారిస్తున్నారని అన్నారు. దళితులకు రక్షణ కవచంగా ఉన్న చట్టాన్ని బ్లాక్ మెయిల్ చేసే వ్యక్తులు నీరు కార్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గతంలో క్లినికల్ ట్రయల్ పేరుతో కంపెనీవారిని బ్లాక్మెయిల్ చేసి లక్షల రూపాయలు దండుకున్నారని ఆరోపించారు. దళితులకు గిరిజనులకు రక్షణగా ఉన్న చట్టం ను వాడుకుంటున్న బ్లాక్ మెయిలర్ సాబీర్ ఆలీ లాంటి వ్యక్తులు బ్లాక్ మెయిల్ చేసి బాధితులకు అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు.ఇలాంటి వారిపై కూడా ఎస్సీ ,ఎస్టీ కేసు నమోదు చేయాలని ఉన్నత అధికారులను కోరారు. ఈ సమావేశంలో కెపిహెచ్ జిల్లా ఉపాధ్యక్షులు వడ్లూరి కిషోర్, నాయకులు కనకం చందు, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ వ్యాఖ్యలను ఖండించిన బండి మోహన్



**జహీరాబాద్, జనవరి 28 (మన వార్తా):** కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ గద్దర్ పై చేసిన వ్యాఖ్యలను బిఆర్ఎస్ జహీరాబాద్ నియోజకవర్గం ఎస్సీ సెల్ నాయకులు బండి మోహన్ తీవ్రంగా ఖండించారు. ప్రజా యుద్ధ నౌక గా పేరు ప్రఖ్యాతులు గాంచిన కీర్తిశేషులు గద్దర్ పై తప్పుడు కూతలు కూయడం బండి సంజయ్ అవివేకానికి నిదర్శనం అని వార్డు పార్టీ కార్యాలయంలో పేర్కొన్నారు. తన సాంస్కృతిక కళా నైపుణ్యంతో తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున నిలిపిన తెలంగాణ సూర్యుడు గద్దర్ అని, జీవితాంతం ప్రజల పక్షాన తన గొంతుకను వినిపించారన్నారు. సబ్బండ వర్గాల పీడిత ప్రజల కు అండగా గజ్జ కట్టి ఉద్యమించిన గద్దర్ కుటుంబ సభ్యులకు, అభిమానులకు బండి సంజయ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తన ఆట పాటలతో అణగారిన ప్రజలను చైతన్య పరిచిన కవి, గాయకు, మేధావి గద్దర్ అని అన్నారు. రౌడీ రాజకీయాలు చేస్తున్న బండి సంజయ్ ను అన్ని పదవుల నుండి తొలగించాలని అన్నారు. వివక్షతోనే గద్దర్ కు పద్మశ్రీ అవార్డు ఇవ్వలేదని ఆరోపించారు. బిజెపి మనువాద భావాలను విడనాడక పోతే మానవ వాదులు తిరగబడుతారని హెచ్చరించారు.

## రౌడి షీటర్ మోయిజ్ పై ఆరు నెలల జిల్లా బహిష్కరణ...

**-సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ...**

**ఇల్లంతకుంట జనవరి: 28 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 11 కేసుల్లో నిందుతుడిగా ఉంటూ చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడుతు ప్రజా శాంతికి ఇబ్బందులు కలిగుస్తున్న రౌడి షీటర్ మహమ్మద్ మోయిస్ పాషా మోయిజ్ అనే వ్యక్తిని జిల్లా నుండి ఆరు నెలలు బహిష్కరించడం జరిగిందని,జిల్లాలో ఎక్కడైనా కనపడితే పోలీస్ వారికి సమాచారం అందించాలని పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.సిరిసిల్ల పట్టణం సుభాష్ నగర్ కి చెందిన మహమ్మద్ మోయిస్ పాషా మోయిజ్ తండ్రి మహమ్మద్ సలీమ్,వయస్సు: (34) అనే వ్యక్తి పట్టణ పోలీస్ స్టేషన్లో 11హత్య,హత్యాయత్నం,బెదిరింపులకు పాల్పడిన,యూట్యూబ్ చానల్ వేదికగా వ్యక్తిని విచక్షణా రహితంగా కొట్టడం,మొదలగు కేసులల్లో నిందుతునిగా ఉండి రౌడి షీటర్ ఉన్నపటికీ కూడా చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడుతు ప్రజా శాంతికి,సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగిస్తూన్నాడన్న వస్తున్న పిర్యాదుల మేరకు అతనిపై తెలంగాణా సామాజిక వ్యతిరేక మరియు ప్రమాదకర కార్యకలాపాల నిరోధక చట్టం కింద,1980 ప్రకారం జిల్లా నుండి ఆరు నెలల పాటుగా బహిష్కరించడం జరిగిందని,జిల్లాలో ఎక్కడైనా కనపడితే అతని సమాచారం పోలీస్ వారికి అందించాలని పట్టణ ఇన్స్పెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో అసాంఘిక,చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడుతూ ప్రజా శాంతికి,శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని.ఈ సందర్భంగా హెచ్చరించారు.

## జనవరి 31 లోపు అపార్ ఐడీ నమోదు పూర్తి చేయాలి..



**–మండల విద్యాధికారి మంతెన హేమలత...**

**జమ్మికుంట, జనవరి28 ( మన వార్త ప్రతినిధి):**
ప్రతి విద్యార్థి యొక్క అపార్ ఐడీ వివరాలను యూడైస్ ప్లస్‌లో నిక్షిప్తం చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని జమ్మికుంట ఇంచార్జ్ మండల విద్యాధికారి మంతెన హేమలత పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. ఒక విద్యార్థి ఒక దేశం అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన యూడైస్ ప్లస్ విధానంలోకి విద్యార్థుల వివరాలను నమోదు చేయాలని, విద్యార్థుల సర్వే అపార్ ఐడీ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. విద్యార్థులందరికీ తప్పనిసరిగా అపార్ ఐడీ ఉండాలన్నారు. విద్యార్థులకు నైపుణ్య శిక్షణివ్వడానికి ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్తుందన్నారు. ఈ క్రమంలోనే విద్యార్థుల విద్యార్హత, విద్యపై సమగ్ర వివరాలను సేకరిస్తుందన్నారు. అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థుల అపార్ ఐడీని జనవరి 31లోగా నమోదు పక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి



**–కాంగ్రెస్ ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపిన దేశారాజపల్లి గ్రామస్తులు..**

**కమలాపూర్ జనవరి 28 (మనవార్త ప్రతినిధి కళ్యాణ్)**
తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల పథకాల అమలులో భాగంగా కమలాపూర్ మండల కేంద్రం లోని దేశరాజుపల్లి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరిగిందని ఏఎంసి చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి అన్నారు. కమలాపూర్ మండల పరిధిలోని దేశరాజపల్లి గ్రామంలో ఆరు గ్యారంటీల లబ్ధిదారులందరికీ రైతు భరోస, ఇందిరమ్మ ఆత్మీయ భరోస డబ్బులు లబ్ధిదారుల ఖాతాలో జమ అయిన సందర్భంగా గ్రామంలో పండగ వాతావరణం నెలకొందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన సందర్భంగా తౌటం ఝాన్సీ రాణి మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన హామీలను, అలాగే ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి రేవంత్ రెడ్డి కి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి ఒడితల ప్రణవ్ కి గ్రామస్తులందరూ ఋణపడి ఉండాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచిగా ఎంపీటీసీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఝాన్సీ రాణి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మార్కెట్ కమిటీ మార్కెట్ డైరెక్టర్ సముద్రాల కృష్ణ, మాజీ ఉపసర్పంచి మిట్టపల్లి సుభాష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సముద్రాల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సముద్రాల ఇస్తారి, సముద్రాల ప్రభాకర్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు సముద్రాల రమేష్ సముద్రాల శ్రీనివాస్ అంబాల సమ్మయ్య సురావ సదయ్య మాజీ వార్డ్ మెంబర్స్ సత్యం వెంకటేష్ భార్గవ్ ఇసంపల్లి శంకర్ ఎల్లబోయిన శ్రీనివాస్ నాగుర్ల రామయ్య కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకులు ఫైర్...



**శంకరపట్నం:జనవరి28 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**దివంగత ప్రజా నాయకుడు గద్దర్ పై కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకులు ఫైర్ అయ్యారు. శంకరపట్నం మండలంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. ప్రజా యుద్ధ నౌకగా పేరు ప్రఖ్యాతలుగాంచిన దివంగత గద్దర్ పై తప్పుడు కూతలు కూయడం బండి సంజయ్ అవివేకానికి నిదర్శనమని పేర్కొన్నారు. తన సాంస్కృతిక కళా నైపుణ్యంతో తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున నిలిపిన తెలంగాణ సూర్యుడు గద్దర్ అని, జీవితాంతం ప్రజల పక్షాన తన గొంతుకను వినిపించారన్నారు. సబ్బండ వర్గాల పీడిత ప్రజలకు అండగా గజ్జె కట్టి ఉద్యమించిన గద్దర్ కుటుంబ సభ్యులకు అభిమానులకు బండి సంజయ్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తన ఆటపాటలతో అణగారిన ప్రజలను చైతన్య పరిచిన కవి గాయకుడు మేధావి గద్దర్ అని కొనియాడారు. గద్దర్ ను విమర్శించే స్థాయి నీది కాదని, భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అంతకుముందు స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి,బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్,జిల్లా కార్యదర్శి బండారి తిరుపతి,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బొజ్జ చంద్రమౌళి, కిసాన్ సెల్ ప్రెసిడెంట్ రాజి రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి దుర్గపు తిరుపతి,నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు ఎండి షారుక్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడెపు అజయ్,నాయకులు కీసరి సంపత్,తాటికొండ సదానంద చారి,రాజమౌళి,అరీఫ్,వెంగళ శ్రీనివాస్,తాడిచెర్ల తిరుపతి,ప్రశాంత్,అన్నాడి తిరుపతి రెడ్డి,సంతోష్,రాజ్ కుమార్,కనుకుంట్ల సాగర్,రమేష్, మహేష్,పోచయ్య,వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి



**కల్వకుర్తి జనవరి 28 మన వార్త ప్రతినిధి**
కొండారెడ్డిపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్వతాలు అచ్చంపేట నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ. కేవీయన్ రెడ్డి ఆదేశాల మేరకు కొండారెడ్డి పల్లి సీనియర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోఇందిరాగాంధీ పై మరియు తెలంగాణ పాటల గొంతుక ప్రజా నౌక గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొండారెడ్డిపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్వతాలు మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ పై మరియు ప్రజా నౌక గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బేషరతుగా యావత్ తెలంగాణ ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో బండి సంజయ్ ని తెలంగాణ ప్రజానికం క్షమించదని కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ బాధ్యత తో మాట్లాడాలని హితవు పలికారు. ఇప్పటికైనా బండి సంజయ్ తన తప్పును తెలుసుకొని క్షమాపణ చెప్పాలని ఆయన కోరారు. లేనియెడల నియోజకవర్గంలో ఇక్కడకూడాతిరుగనీయకుండా చేస్తామని హెచ్చరించారు.

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిసహకారంతో తలకొండపల్లి మండలంలో బి.టి.రోడ్లకు నిధులు మంజూరు





**జనవరి 28 మన వార్త ప్రతినిధి**
తలకొండపల్లి అభివృద్ధికి బాటలు వేసిన ప్రదాత కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి కృతజ్ఞతలు డోకూరి ప్రభాకర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాల బీటీ రోడ్లకు స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ (సీతక్క) కి మండల ప్రజలందరి తరపున హృదయపూర్వక ధన్యవాదాలు. చింతలపల్లి %=ఒదీ% రోడ్డు నుండి మెదక్ పల్లి వరకు 200 లక్షలు మంజూరు చేయడం జరిగింది. గట్టి ఇప్పల పల్లి నుండి జూలపల్లి రోడ్డు కు 241లక్షలు మంజూరు చేయడంజరిగింది. తలకొండపల్లి నుండి రాయి చెడ్ వరకు రోడ్డు కోసం 190 లక్షలు మంజూరు చేయడం జరిగింది. మండలంలోని వివిధ రోడ్లకు నిధులు మంజూరు కు కృషిచేసిన స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి కి మండల ప్రజలందరి తరపున హృదయపూర్వక అభినందనలు తెలియజేసిన తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకురి ప్రభాకర్ రెడ్డి.

# బండి సంజయ్ దిష్టి బొమ్మ దహనం..



**జమ్మికుంట, జనవరి 28( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట పట్టణంలోని స్థానిక గాంధీ చౌరస్తాలో జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ దేశ ప్రధానిగా ఎన్నో సంస్కరణలు చేసి ఈ దేశానికి సేవలందించిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీ ని ఉగ్రవాది తో పోల్చడంపై బండి సంజయ్ వాఖ్యలను జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ నాయకులు ఖండించారు. కేంద్ర మంత్రి స్థాయిలో ఉండి ఈ విధంగా మాట్లాడడం హీమణీయ చర్య అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకంలో, ఇందిరమ్మ ఫోటో ఉంటే మీకు ఇల్లు ఇవ్వము అని చెప్పడం ఒక దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లు పథకంలో 100 లో 85 శాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులు అయితే, బిజెపి ప్రభుత్వం 15 శాతం వాటా ఇస్తే మీ ప్రభుత్వం నువ్వు ఏ విధంగా మాట్లాడుతున్నావో తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. అలాగే ప్రజా యుద్ధనౌక గద్దర్ పైన నక్సలైటు హంతకుడు బిజెపి భావాజాలం లేని వ్యక్తికి మేము ఎలా అవార్డులు ఇస్తామని అనడం దుర్మార్గపు చర్య అని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ చదివినప్పటికీ విదేశాలలో ఉద్యోగం చేస్తూ బంగారు జీవితాన్ని గడిపే అవకాశం ఉన్నప్పటికీ, పేద ప్రజలు బడుగు బలహీన వర్గాల కోసం తన గళంతో ప్రజలను చైతన్యం చేసి తెలంగాణ రాష్ట్రం సిద్ధించడంలో ముఖ్య భూమిక పోషించారు. అలాంటి వాగేయకారుడైన గద్దర్ మీరు అవహేళన చేయడం ఏమాత్రం సరికాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్, తెలంగాణ ఉద్యమకారులు అన్నం ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రశాంత్, సంపత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అభిలాష్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శులు అజయ్, వెంకటేష్, నాయకులు గణేష్, జావిద్, రాజ్ కుమార్, అష్రఫ్, శివ,రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## పల్లికి మద్దతు ధరఅడిగినందుకు రైతన్నలపై చెయ్యిచేసుకోబోయిన సీఎం రేవంత్ రెడ్డి ప్రధాన అనుచరుడు కేవీయన్ రెడ్డి



**కల్వకుర్తి.జనవరి 28 మన వార్త ప్రతినిధి**
కల్వకుర్తి పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తాలో సిఎం సొంత నియోజకవర్గం కల్వకుర్తి లో పల్లికి మద్దతు ధర అడిగినందుకు రైతుపై చేయి చేసుకో పోయినా సిఎం రేవంత్ రెడ్డి ప్రధాన అనుచరుడు కే.వి.ఎన్.రెడ్డి. ఒక్కసారిగా పల్లి రైతన్నలు ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం దోపిడి రాజ్యం అంటూ నినాదాలతో దద్దరిల్లారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నలపై రౌడీయిజం చేస్తుంది. తమకు న్యాయం చేయాలని పల్లి రైతన్నలు కల్వకుర్తి పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తాలో ధర్నాకు దిగారు. పల్లీ రైతన్నలతో మాట్లాడడానికి సీఎం రేవంత్ రెడ్డి ఊరు కొండారెడ్డిపల్లి కి చెందిన రేవంత్ రెడ్డి ప్రధాన అనుచరుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు కెవిఎన్ రెడ్డి. వెల్దండ మండలానికి చెందిన విజయ్ కుమార్ రెడ్డి. రైతన్నలతో మాట్లాడుతూ రైతన్నలు తమకు న్యాయం చేయమని అడిగినందుకు కోపంతో సీ.ఎం. రేవంత్ రెడ్డి ప్రధాన అనుచరుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కేవీఆర్ రెడ్డి రైతన్నలపై చేయి చేసుకోవడానికి చూశాడు. రైతన్నలు ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం దోపిడి రాజ్యం అంటూ నినాదాలు చేయడం జరిగింది.

## బీసీ సాధికారిత సంఘాన్ని ఉమ్మడి జిల్లాలో గ్రామస్థాయి నుండి పటిష్టం చేస్తాం




**–త్వరలో వేములవాడ పట్టణంలో బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో భారీ సదస్సును నిర్వహిస్తాం...**

**వేములవాడ జనవరి 28 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని గ్రామాలలో గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని బీసీ కులాలను కలుపుకొని పటిష్టవంతమైన కమిటీలను ,పారదర్శకంగా ఉండే విధంగా కమిటీలను వేయనున్నామని ,ఈ రోజు వేములవాడ పట్టణంలోని ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన బీసీ సాధికారిత సంఘం కార్యాలయం లో జరిగిన వేములవాడ పట్టణ బీసీ సాధికారిత సంఘం కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం కన్వీనర్ పొలాస నరేందర్ అన్నారు. బీసీ యువత మరియు బీసీ మహిళ సంక్షేమం కొరకు ,వారి ఐక్యత కొరకు,వారి సమస్య పరిష్కారం కొరకు కృషి చేయుటకు గాను వేములవాడ పట్టణ మహిళ అధ్యక్షులుగా నీతూ సింగ్,ప్రధాన కార్యదర్శిగా చింతలటానం తేజస్వినీ,మరియు జిల్లా మహిళ అధ్యక్షులుగా గుజ్జీ తార, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ గా పడిగేల మానస ,ప్రధాన కార్యదర్శి గా మెరుగు జలను అలాగే వేములవాడ పట్టణ యువత కమిటీ అధ్యక్షులుగా గంగ శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి గా యిన్నారపు సాగర్ ను,జిల్లా యువత అధ్యక్షులుగా ఆంకారపు మహేష్, ప్రధాన కార్యదర్శి గా గుజ్జె శివరామ్ ను నియమించడం జరిగిందని నరేందర్ వారి నియామకాన్ని ప్రకటించారు. త్వరలో వేములవాడ పట్టణంలోని 28 వార్డ్ లలో వార్డ్ కమిటీలను అలాగే రాజన్న సిరిసిల్లా జిల్లాలోని అన్ని మండలాలకు మండల కమిటీలు,మండల అనుబంధ కమిటీలు వేయుటకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని నరేందర్ అన్నారు,జిల్లాలో పూర్తి స్థాయిలో కమిటీలు పూర్తి చేసిన పిదప వేములవాడ పట్టణంలో బీసీల భారీ బహిరంగ సదస్సును ఏర్పాటు చేసి ,ఇట్టి బీసీ బారి సదస్సుకు అన్ని రాజకీయ పార్టీలలో నున్న బీసీ ప్రజా ప్రతినిధులను ,బీసీ రాష్ట్ర నేతలను ఆహ్వానిస్తామని నరేందర్ అన్నారు. బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా, ఉపాధి పరంగా మరియు తదితర అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో బీసీ సాధికారిత సంఘం పనిచేస్తుందన్నారు. పట్టణ యువత కమిటీ లో పలువురు యువకులకు నియామక పత్రాలను నరేందర్ అందజేశారు. ఈ సమావేశంలో పాల్గొన్నవారు తూపుకారి సత్తయ్య పట్టణ బీసీ సాధారిత సంఘం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ఇల్లందుల వెంకటేష్, ఉపాధ్యక్షులు ఉయ్యాల బూమయ్యా, ఏంఏ రాహిల్,ఎండీ అబ్దుల్ పాషా,ఆన్నారపు సాయి కుమార్ తో పాటుగా జిల్లా బీసీ సాధికారిత సంఘం ప్రచార కార్యదర్శి ఆంబాటి సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు గోగికారీ సత్యం,జిల్లా అధికార ప్రతినిధి మైలారం రాము, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి సీహెచ్. రామస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలతో జాగ్రత్తగా ఉండాలన్న ఎస్పీ రూపేష్



**జహీరాబాద్, జనవరి 28 (మన వార్త):** సైబర్ నేరాలతో జాగ్రత్తగా ఉండాలని ఎస్పీ రూపేష్ సూచించారు. మంగళవారం జరిగిన రోడ్డు భద్రతా సదస్సులో ఎస్పీ మాట్లాడుతూ రోజు రోజుకు సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసుల సలహాలు సూచనలు పాటించాలని అన్నారు. అపరిచిత మెసేజ్ లకు, ఫోన్ కాల్ లకు స్పందించారదని అన్నారు. ఆడపిల్లలు పోకిరీల భారీ నుండి తప్పించుకోవడానికి షీటీం ల సహకారం తీసుకోవాలని, డైల్ 100 కు ఫోన్ చేయాలన్నారు.

## పిల్లలతో కలసి సినిమాకి వెళ్తున్నారా..?

# తెలంగాణ హైకోర్టు కొత్త ఆర్డర్స్



**మన వార్త** చిన్న పిల్లల నుంచి పెద్దవారి వరకు థియేటర్లకు వెళ్లి సినిమాలను చూడటం ఇష్టపడుతుంటారు. పెద్ద స్క్రీన్ పై అరుపులు, కేకల మధ్య సినిమా చూస్తే వచ్చే మజానే వేరు. దీంతో చాలామంది వారు అభిమానించే హీరో సినిమా వచ్చిదంటే మొదటిరోజు వెళ్లి చూసేందుకు ఆసక్తిచూపుతుంటారు. మరికొందరు తల్లిదండ్రులు తమ పిల్లలు మారం చేయడంతో వారిని తీసుకొని సినిమాకు వెళ్తుంటారు. ఈ క్రమంలో థియేటర్ల వద్ద రద్దీ మధ్య పిల్లలు చాలా ఇబ్బందులు పడుతుంటారు. ఒక్కోసారి తొక్కిసలాట ఘటనలు చోటు చేసుకుంటుంటాయి. ఇలాంటి తరహా ఘటనే పుష్ప-2 సినిమా బెనిఫిట్ షో సందర్భంగా చోటు చేసుకుంది. దీనికితోడు ఎప్పుడుపడితే అప్పుడు మైనర్లను థియేటర్లలోకి అనుమతి ఇవ్వడం ద్వారా వారి మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపే అవకాశం ఉంది.. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ హైకోర్టు కీలక తీర్పును ఇచ్చింది. ఇకమీదట సెకండ్ షో, ఫస్ట్ షో సినిమాలకు వెళ్లే పిల్లలకు ఏజ్ లిమిట్ పెట్టింది. సినిమా థియేటర్లలో ఎప్పుడుపడితే అప్పుడు షో వేయడం, మైనర్లను కూడా వేళాపాళా లేకుండా అనుమతించడంపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. గేమ్ ఛేంజర్ సినిమా టికెట్ ధరలను పెంపు, అదనపు షోలకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన వ్యాజ్యాలను జస్టిస్ బి. విజయ్ సేన్ రెడ్డి విచారించారు. పిటిషన్ల తరపు న్యాయవాది తమ వాదనలు వినిపించారు. సినిమాటోగ్రఫీ రూల్స్ ప్రకారం ఉదయం 8.40 గంటలలోపు, అర్ధరాత్రి 1.30 గంటల తరువాత సినిమాలను ప్రదర్శించరాదు. ముఖ్యంగా మైనర్లను అనుమతించరాదు. అయితే, మల్టీప్లెక్స్ లలో చివరి షో తెల్లవారుజామున 1.30 గంటల వరకు ఉంటుంది. ఇలా అర్ధరాత్రి దాటిన తరువాత నిబంధనలకు విరుద్ధంగా థియేటర్లలో షోలు ప్రదర్శించడం వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా అర్ధరాత్రి థియేటర్లకు వెళ్లే మైనర్ల శారీరక, మానసిక ఆరోగ్యం ప్రభావం చూపుతుంది. ఒక్కోసారి విపరీతంగా జనాలు వస్తుండటంతో తొక్కిసలాట ఘటనలు చోటు చేసుకుంటున్నాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాదు.. ఇటీవల పుష్ప-2 సందర్భంగా జరిగిన తొక్కిసలాట విషయాన్ని న్యాయవాది ప్రస్తావించాడు. పిటిషన్ల తరపు న్యాయవాది వాదనలకు ఏకీభవిస్తూ తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. 16ఏళ్లలోపు పిల్లలను వేళాపాళా లేకుండా థియేటర్లలోకి అనుమతించడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇక నుంచి ఉదయం 11గంటలలోపు, రాత్రి 11గంటల తరువాత 16ఏండ్లలోపు పిల్లలను సినిమాలకు అనుమతించొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. అయితే, ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవాలని, అన్నివర్గాలతో చర్చలు జరిపి చట్టం ప్రకారం నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు సూచించింది. ప్రభుత్వం ఈ అంశంపై నిర్ణయం తీసుకునే వరకు.. ఉదయం 11గంటలలోపు, రాత్రి 11గంటల తరువాత 16ఏండ్లలోపు పిల్లలను సినిమాలకు అనుమతించరాదంటూ ప్రతివాదులైన హోంశాఖ కార్యదర్శికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 22వ తేదీకి వాయిదా వేసింది.

## వార్డు ప్రజల అధ్వర్యంలో కౌన్సిలర్ నరాల శేఖర్ కు ఘనంగా ఆత్మీయ సన్మానం



**-గత పదేళ్ళలో వార్డు సంక్షేమానికి విశేష సేవలందించిన నరాల దంపతులు...**
**-రాబోయే ఎన్నికల్లో మళ్ళీ నరాల శేఖర్ నే గెలిపించుకుంటాం...**
**-21 వ వార్డు ప్రజలు..**

**వేములవాడ జనవరి 28,( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
వేములవాడ మున్సిపల్ పరిధిలోని 21వ వార్డు కౌన్సిలర్ నరాల శేఖర్ పదవీ కాలం సోమవారం తో ముగిసిన నేపథ్యంలో మంగళవారం స్థానిక 21 వ వార్డు ప్రజల అధ్వర్యంలో నరాల శేఖర్-లావణ్య దంపతులకు శాలువాలతో ఘనంగా ఆత్మీయంగా సన్మానించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు మాట్లాడుతూ గతంలో నరాల లావణ్య, అనంతరం నరాల శేఖర్ దంపతులు వరుసగా గత 10 ఏళ్లుగా 21 వ వార్డు ప్రజల సంక్షేమానికి, అభివృద్ధి కి విశేష సేవలు అందించారని కొనియాడారు. వార్డులోని సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీరు సౌకర్యం, తదితర మౌళిక సౌకర్యాలు, వార్డు ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికీ అందించేందుకు కృషి చేసి సంక్షేమ పథకాలను వర్తింపజేశారని, కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో సైతం ప్రజలకు అండగా నిలిచి ఆహార పదార్థాల పంపిణీ, నిత్యావసర సరుకులు, మృతుల కుటుంబాలకు బాసటగా నిలిచారని, ఏ సమస్య వచ్చినా సత్వర పరిష్కారాన్ని చేశారని వారి సేవలను కొనియాడుతూ గుర్తు చేసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో సైతం వేములవాడ రాజన్న దివ్యాశీస్సులతో 21 వ వార్డు కౌన్సిలర్ గా నరాల దంపతులే ప్రాతినిధ్యం వహించాలని వార్డు ప్రజలు ముక్తకంఠంతో ఆకాంక్షించి, ఆత్మీయంగా సన్మానించి అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం కౌన్సిలర్ దంపతులు మాట్లాడుతూ వార్డు ప్రజల అభిమానానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, పదవితో సంబంధం లేకుండా వార్డు ప్రజల సంక్షేమానికి ఎల్లవేళలా తోడ్పడుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రామడుగు చంద్రమౌళి, వొడ్యాల వేణు, గడ్డం రాజేందర్, దురిశేటి నాగరాజు, దువ్వ విజయ్, వార్డు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సంక్షేమాభివృద్ధి లో నరాల శేఖర్ దంపతుల కృషి అభినందనీయం



**-బాల్య మిత్రుడు, సీనియర్ జర్నలిస్ట్ : వొడ్యాల వేణు-హరిత దంపతులు...**
**వేములవాడ జనవరి 28 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
వేములవాడ మున్సిపల్ పరిధిలోని 21 వ వార్డు కౌన్సిలర్ నరాల శేఖర్ పదవీకాలం సోమవారం తో ముగిసిన నేపథ్యంలో మంగళవారం నరాల శేఖర్-లావణ్య దంపతులకు అదే వార్డు కు చెందిన శేఖర్ బాల్య మిత్రుడు, సీనియర్ జర్నలిస్ట్, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వోడ్యాల వేణు -హరిత దంపతులు వారికి శాలువాలతో ఘనంగా ఆత్మీయ సత్కారం చేశారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ గతంలో శేఖర్ సతీమణి లావణ్య, అనంతరం శేఖర్ వరుసగా 10 ఏళ్లపాటు 21 వ వార్డు సంక్షేమాభివృద్ధి కి విశేష కృషి చేశారని, వార్డులోని మౌళిక సౌకర్యాలు, కరోనా విపత్కర పరిస్థితుల్లో సైతం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారని, ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచి, సమస్యలపై తక్షణమే సానుకూలంగా స్పందించి పరిష్కరించారని కొనియాడారు. తదుపరి వచ్చే ఎన్నికల్లో సైతం నరాల శేఖర్ దంపతుకే పట్టం కట్టాలని యావత్ వార్డు ప్రజలు యోచిస్తున్నట్లు వెల్లడించారు. ఇదే స్ఫూర్తితో పదవులకతీతంగా నిత్యం వార్డు, వేములవాడ పట్టణాభివృద్ధి కి పాటుపడేందుకు వారి దంపతులకు వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## తండేల్ ట్రైలర్ వచ్చేసింది

# నాగచైతన్య మాస్ లుక్



**మన వార్త** టాలీవుడ్ హీరో అక్కినేని నాగచైతన్య -సాయిపల్లవి ప్రాజెక్ట్ తండేల్ ట్రైలర్ ఎట్టకేలకు విడుదలైంది. చందూమొండేటి డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. వైజాగ్ శ్రీరామ పిక్చర్ ప్యాలెస్ (రామ టాకీస్ రోడ్) వద్ద ఏర్పాటు చేసిన ఈవెంట్‌లో ట్రైలర్ లాంచ్ చేశారు. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా వస్తోన్న ఈ మూవీని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. హరిహర వీరమల్లు నుంచి మరో సాలిడ్ అప్‌డేట్, బాబీ డియోల్ పుట్టినరోజు సందర్భంగా పోస్టర్‌ను విడుదల చేసిన మేకర్స్ ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తండేల్ నాగచైతన్య-చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. నాగచైతన్య మాస్ లుక్, ఉత్తరాంధ్ర యాసలో చెప్పిన డైలాగ్స్ అందరినీ ఆకట్టుకునేలా ఉన్నాయి. మత్స్యకారుడిగా నాగచైతన్య నటించిన పాన్ ఇండియా చిత్రంగా దీన్ని చెప్పుకోవచ్చు.